

చందుర్తి: తండ్రికి ఓటేయాలని ప్రచారం చేస్తున్న చల్మెడ కూతురు నిహారిక




మేడిపల్లి : ప్రచారంలో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు



కథలాపూర్: బొమ్మెన గ్రామంలో కారుగుర్తుకు ఓటు వేయాలని కోరుతున్న నాయకులు

# బీఆర్ఎస్‌కే మా మద్దతు..



వేములవాడ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావు, జడ్పీ చైర్ పర్సన్ న్యాలకొండ అరుణ, సెస్ వైస్ చైర్మన్ తిరుపతిలతో పార్టీలో చేరిన కోనరావుపేట ముదిరాజ్ సంఘం నాయకులు

- 'చల్మెడ' గెలుపే లక్ష్యంగా ప్రచారం
- ఇంటింటా తిరుగుతూ..ఓటును అభ్యర్థిస్తూ
- ప్రచారంలో దూసుకెళ్తున్న గులాబీ శ్రేణులు

వేములవాడ, అక్టోబర్ 30: మా మద్దతు బీఆర్ఎస్ పార్టీకే అంటూ పలు కుల సంఘాలు వేములవాడ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావును ఆయన నివాసంలో కలిసి సోమవారం మద్దతు తెలిపాయి . చందుర్తి మండలం ఎనుగంటి గ్రామానికి చెందిన గ్రామ గౌడ సంఘం అధ్యక్షుడు సత్తయ్య వారి కుల సంఘం సభ్యులతో కలిసి మద్దతు తెలిపారు. చింతల్‌ఠాణం గ్రామానికి చెందిన ఎస్సీ కుల సంఘం సభ్యులు కూడా మర్యాద పూర్వక కలిసి మద్దతు తెలిపారు. కోనరావుపేటకు చెందిన ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు చంద్రమౌళి కూడా పార్టీలో చేరడమే కాకుండా తన మద్దతును ప్రకటించారు. వడ్డెర జిల్లా సంఘం అధ్యక్షుడు పల్లపు లక్ష్మణ్ ఆధ్వర్యంలో మర్యాదపూర్వక కలిసి వారి మద్దతును ప్రకటించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్ పర్సన్ న్యాలకొండ అరుణ, సెస్ వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి, జడ్పీటీసీ మ్యాకల రవి, సెస్ డైరెక్టర్లు రేగులపాటి హరిచరణ్ రావు, పొన్నాల శ్రీనివాసరావు, కేడీసీసీ డైరెక్టర్ జలగం కిషన్‌రావు, సర్పంచ్‌లు లింగంపల్లి సత్తయ్య, రేగులపాటి రాణి, వైస్ఎంపీపీ ఆర్సీ రావు, నాయకులు బూర బాబు జీవన్ గౌడ్ ఉన్నారు.

**• తండ్రికి మద్దతుగా తనయ**

చందుర్తి,అక్టోబర్ 30: ఈ ప్రాంతంలోనే పుట్టి పెరిగాం నియోజకవర్గంపై పూర్తి పట్టుంది మీ బాధలు మాకు తెలుసు ఇప్పటికే బీఆర్ఎస్ ప్రభుత్వం ఎంతో చేసింది.. ఇంకా చేస్తుంది.. అంటూ వేములవాడ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చెల్మెడ లక్ష్మీనరసింహారావు కూతురు నిహారిక పలు గ్రామాల్లో ప్రచారం చేపట్టింది. నిస్వార్థ ప్రజా సంక్షేమమే లక్ష్యంగా తన తండ్రి పనిచేస్తున్నారని అఖండ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. మండలంలోని రామారావుపల్లె,కట్టలింగంపేట, లింగంపేట,కిష్టంపేట గ్రామా ల్లో విస్తృతంగా పర్యటించింది. సామాజిక వర్గాలతో పాటు మహిళా సంఘాలను యువతను కలిసి బీఆర్ఎస్‌ను గెలిపించాలని మెట్ట ప్రాంతమైన వేములవాడ నియోజకవర్గ అభివృద్ధి బీఆర్ఎస్‌తోనే సాధ్యమని వివరించారు. రైతులు, కులవృత్తులు,వృద్ధులు, మహిళలకు ఎన్నో సం క్షేమ పథకాలను అమలు చేసిన ఘనత బీఆర్ఎస్‌కే దక్కుతుందన్నారు. ప్రాజెక్టులతో వ్యవసాయ రంగాన్ని లాభాల బాట పట్టించారని రైతులకు గిట్టుబాటు ధర దక్కేలా ప్రతి పల్లెలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేసిందని వివరించారు.ఇక్కడ ఎంపీపీ బైరగోని లావణ్య, మండలాధ్యక్షుడు మ్యాకల ఎల్లయ్య, కేడీసీసీబీ డైరెక్టర్ జలగం కిషన్‌రావు, సెస్ డైరెక్టర్ పొన్నాల శ్రీనివాసరావు, సర్పంచ్‌లు అంబేరి కల్పన,కమలాకర్ రావు ఉపసర్పంచ్ అడ్డగట్ల లావణ్య, గ్రామ శాఖఅధ్యక్షుడు గోజ్జిగారి సంజీవ్, ఏఎంసి డైరెక్టర్ కొమ్ము రమేశ్, నాయకులు అంబేరి నరేశ్, పకిడే గోపాల్, మోకినపల్లి దేవరాజ్, ఇస్మాయిల్, అడ్డగట్ల ఆనందం, పెద్ది గారి మహేశ్, నాయిని నాగరాజు, జువ్వాడి శేఖర్‌రావు, మారుపాక మధు, రామగిరి శ్రీనివాస్ లు ఉన్నారు.

**• యువకులే పార్టీకి బలం..బలగం**

కోనరావుపేట, అక్టోబర్ 30: బీఆర్ఎస్‌కి యువకులే బలం, బలగమని యువజన విభాగం మండలాధ్యక్షుడు ముష్కం జీవన్‌గౌడ్ అన్నారు. మండలంలోని ఏగ్లాస్‌పూర్ గ్రామంలో చల్మెడ లక్ష్మీనరసింహారావుకు మద్దతుగా యువకులతో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. సీఎం కేసీఆర్ చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలను యువకులు ఇంటింటా తిరుగుతూ ప్రచారం చేయాలన్నారు. వేములవాడ గడ్డ మీద బీఆర్ఎస్ జెండా ఎగురవేసేందుకు యువకులంతా ఐక్యతతో ముందుకుసాగాలని కోరారు. చల్మెడ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఇక్కడ బీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకుడు గంగసాని రమణారెడ్డి, చక్రాల వేణు, సీనియర్ నాయకులు మందాల శ్రీనివాస్, కాసర్ల రాజుపటేల్, రాస రత్నాకర్‌రెడ్డి, దయ్యాల శ్యామ్, యువకులు ఉన్నారు.

**• మేడిపల్లిలో**

మేడిపల్లి, అక్టోబర్ 30: మండలకేంద్రంలో ఎంపీటీసీ మకిలి దాసు ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు గడపగడపకూ ప్రచారం నిర్వహించారు. చల్మెడను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో జడ్పీ వైస్‌చైర్మన్ హరిచరణ్‌రావు, ఎంపీపీ దోనకంటి ఉమాదేవి, రాజరత్నాకర్, ఏఎంసీ చైర్‌పర్సన్ రమ్య-ఆదిరెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు క్యాతం సత్తిరెడ్డి, మేడిపల్లి గ్రామాధ్యక్షుడు దేశవేని కృష్ణ, నాయకులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

**• కథలాపూర్ మండలంలో..**

కథలాపూర్, అక్టోబర్ 30: మండలంలోని గ్రామాల్లో సోమవారం బీఆర్ఎస్ నాయకులు చల్మెడను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ ఇంటింటా ప్రచారం చేశారు. బొమ్మెన, తక్కళ్లపెల్లి, అంబారిపేట, కలికోట గ్రామాల్లో ఇంటింటా ప్రచారం చేశారు. కార్యక్రమంలో నాయకులు చీటి విద్యాసాగర్ రావు, ధరావత్ సీతారాంనాయక్, గంగం గంగారెడ్డి, పిడుగు తిరుపతిరెడ్డి, చెక్కపెల్లి రాజ్‌కుమార్, ఎండీ ఇర్ఫాన్ తదితరులు పాల్గొన్నారు.



వేములవాడ : బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడకు మద్దతు తెలుపుతున్న చింతల్ ఠాణం ఎస్సీ కాలనీవాసులు

## అండగా ఉంటా.. ఆదరించండి

- పార్టీ కార్యాలయ ప్రారంభోత్సవంలో చెల్మెడ



చందుర్తి : లింగంపేటలో పార్టీ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న చెల్మెడ

చందుర్తి, అక్టోబర్ 30: అందరికీ అందుబాటులో ఉంటానని ఆదరించి అక్కున చేర్చుకోవాలని వేములవాడ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చెల్మెడ లక్ష్మీనరసింహారావు పేర్కొన్నారు. సోమవారం మండలంలోని లింగంపేటలో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ, ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని, కుటుంబ సభ్యుడిగా సేవ చేస్తానని చెప్పారు. ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలు గమనించాలని సూచించారు. ఉమ్మడి రాష్ట్రంలో నియోజకవర్గ పరిస్థితి స్వరాష్ట్రంలో నియోజకవర్గ పరిస్థితి ఎలా ఉందో బేరీజు వేసుకోవాలని కోరారు. అభివృద్ధి సంక్షేమాన్ని రెండు కళ్లుగా ప్రభుత్వం సమప్రాధాన్యత నిచ్చిందని వివరించారు. పల్లెల్లో అంతర్గత దారులు అనుబంధం గ్రామాలకు తారు రోడ్లు తాగునీటి సౌకర్యం పాఠశాలలో మౌలిక వసతులు నూతన గ్రామపంచాయతీల ఏర్పాటు వంటి బృహత్తర కార్యక్రమాలకు పెద్దపీట వేశామని వివరిం చారు. రానున్న రోజుల్లో గ్రామీణ ప్రాంతాల సర్వతోముఖాభివృద్ధికి పాటుపడుతామని స్పష్టం చేశారు. కార్యకర్తలు సైనికుల్లా పనిచేసి భారీ మెజార్టీ తీసుకురావాలని కోరారు. కార్యకర్తలే తనకు బలమన్నారు. ఇక్కడ జడ్పీ చైర్ పర్సన్ న్యాలకొండ అరుణ, సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి, మండలాధ్యక్షుడు మ్యాకల ఎల్లయ్య, కేడీసీసీబీ డైరెక్టర్ జలగం కిషన్‌రావు, ఏఎంసీ చైర్మన్ ఏనుగుల శ్రీనివాస్ ,సెస్ డైరెక్టర్ పొన్నాల శ్రీనివాసరావు, ఏఎంసీ మాజీ చైర్మన్ దప్పుల అశోక్, సర్పంచ్ దప్పుల లక్ష్మి, ఎంపీటీసీ పెగేర్ల రమేశ్ రావు, ఉప సర్పంచ్ ముకుందరావు గ్రామ శాఖ ,అధ్యక్షుడు ఆకుల ఎల్లయ్య, ఉపాధ్యక్షుడు చిలువేరు రవి తదితరులు ఉన్నారు.

## నేడు దివ్యాంగులతో బీఆర్ఎస్ సమావేశం

కథలాపూర్, అక్టోబర్ 30: మండలకేంద్రంలోని ఎస్ఆర్ఆర్ ఫంక్షన్‌హాల్‌లో మంగళవారం మధ్యాహ్నం ఒంటి గంటకు దివ్యాంగులతో బీఆర్ఎస్ సమావేశం నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ మండలాధ్యక్షుడు గడీల గంగాప్రసాద్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి దివ్యాంగుల రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ వాసుదేవరెడ్డి, వేములవాడ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనర్సింహారావు, రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్, మార్క్‌ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపురెడ్డి హాజరవుతారని, మండలంలోని దివ్యాంగులు, బీఆర్ఎస్ నాయకులు అధికసంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## బీఆర్ఎస్‌లో చేరిన గొల్లపల్లి గ్రామస్తులు



బీఆర్ఎస్‌లో చేరిన నేతలతో ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ

కోనరావుపేట, అక్టోబర్ 30: మండలంలోని కొలనూర్, గొల్లపల్లి ఒడ్డెర కులానికి చెందిన పలువురు నేతలు జవ్వాజి శేఖర్‌గౌడ్ ఆధ్వర్యంలో వేములవాడ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావు సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఒడ్డెర సంఘం ఉపాధ్యాక్షుడు సూర రవి, దండు రాజు, శివరాత్రి రాజయ్య, బోదాసు రాములు, కోనరావుపేటకు ఒడ్డెర సంఘం నాయకులు, మర్తనపేట వాసి గుర్రం ప్రవీణ్‌రెడ్డిలకు చల్మెడ గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని కోరారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



మామిడిపల్లిలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న డీపీఎం పాపారావు

కోనరావుపేట, అక్టోబర్ 30: మండలంలోని మామిడిపల్లిలో ఐకేపీ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని డీపీఎం పాపారావు సోమవారం ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఐకేపీ సిబ్బందికి రైతులు సహకరించాలని సూచించారు. ఇక్కడ ఏపీఎం శ్రీనివాస్, ఉపసర్పంచ్ రాంరెడ్డి, సీసీ రేణుక, సీఏలు నంద్యాడపు సాగర్, బడుగు మోషి, రైతు లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.